

వివరాలు మెయిన్‌లో

**ప్రభుత్వ భూములను వదలం, ఇంటి నివేశన స్థలాలు ఇవ్వాలి**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 22 ఏప్రిల్, 2025 | పేజీలు : 06

# భూ భారతి పైలెట్ ప్రాజెక్టుగా చందంపేట

**భూ భారతి ద్వారా అందరికీ మేలు**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**రెవెన్యూ అధికారుల తీరుపై మంత్రి 'సీరియస్'**





**ప్రజాపక్షం/చందంపేట:** నల్లగొండ జిల్లా చందంపేట మండలం భూ భారతి ద్వారా ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం నల్గొండ జిల్లా చందంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి స్థానిక ఎంఎల్‌ఏ అధ్యక్షతన ఏర్పాటు చేసిన తెలంగాణ భూ భారతి 2025 చట్టం పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ చందంపేట మండలంలో రెవెన్యూ అధికారులు పనితీరు మార్చుకోవాలని ఆయన సిరియస్ అయ్యారు. గత పాలనలో పేద ప్రజలకు న్యాయం జరగలేదని, రెవెన్యూ అధికారులు పింక్ కలర్ పార్టీ నాయకులు ఏది చెప్తే అది చేయడంతో పేద ప్రజలకు అన్యా యం జరిగిందని ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రతి ఒక్కటి ఆలోచన చేసి అందరికి న్యాయం చేసే విధంగా భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరగాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలో నాలుగు మండలాలను పైలేట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందన్నారు. ఈనెలాఖరు నాటికి పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని జూన్ 2 నుండి పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించుకుంటామని మే 01 నుండి అన్ని జిల్లాల్లో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోనున్నామని అత్యంత వెనుకబడిన చందంపేట మండలాన్ని కూడా దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్ చెప్పినట్లుగా పైలెట్ మండలంగా తీసుకునే విషయంపై ఆలోచన చేస్తామని జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహశీల్దార్ స్థాయి అధికారులు వచ్చి భూ సమస్యలపై దరఖాస్తులు తీసుకుంటారని రైతులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతుల భూముల సర్వే కోసం 6వేల మంది లైసెన్స్డ సర్వేలను నియమించనున్నామని ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి చొప్పున 10695 మందిని వచ్చే నెల మొదటి వారం నుండి పంపించనున్నామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి ద్వారా అందరికి న్యాయం చేస్తూ పేద రైతుల ప్రజల కన్నీళ్లు తుడుస్తామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏలు శంకర్‌నాయక్, నెల్లికంటి సత్యం, మార్కెట్ చైర్మన్ జమునమాధవరెడ్డి, జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు ఎస్పి మౌనిక, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, బద్య, సర్వయ్య, ఆర్డివో రమణారెడ్డి, ఎంఆర్వో గోవర్ధన్‌రెడ్డి, ఎంపిడివో లక్ష్మి, సిఐ సురేష్, ఎస్ఐ సతీష్ నాయకులు పాల్గొన్నారు.

### సాగు చేసుకున్న భూములకు పట్టాలు : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

చందంపేట మండలం భూ భారతి చట్టం 2025పై చందంపేట మండల పరిధిలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎంఎల్‌సి సత్యం మాట్లాడుతూ గత పాలన లో ధరణిలో అనేక సమస్యలు ఉండేవని రైతులు సాగు చేసుకుంటున్న భూములను అప్పటి అధికార పార్టీ నా యకులు, అప్పటి అధికారులు పేద రైతులను ఇబ్బందులకు గురిచేశారని అలాగే చందంపేట మండలంలో కొ న్ని గ్రామాలు ధరణిలో బ్లాక్ చేయడం జరిగిందని వీటన్నింటిని పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. డి ఫారెస్ట్ భూములు పరిష్కరించే దిశగా ఆలోచించాలని నల్గొండ జిల్లాలో మండలాలకు సర్వేయర్లను నియమించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి భూమి ఉన్న వారికి పట్టాలు ఇవ్వాలని సాగు చేసుకుంటున్న వారికి హక్కు కల్పించాలని భూ భారతి చట్టం వల్ల రైతులకు లాభం జరుగుతుందని ఆయన ఆశించారు. గత ప్రభుత్వంలో మండలాల చుట్టూ తిరిగి రైతులు ఎంతో ఎంతో ఇబ్బంది పడ్డారని రైతుల బాధలు కొన్ని గ్రామాలకు వెళ్లి తెలుసుకున్నామన్నారు.

# రైతుల భూ సమస్యలు తీర్చేందుకే భూ భారతి

**నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**ప్రజాపక్షం/డిండి:** రైతుల భూ సమస్యలు తీర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం 2025 తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భూ భారతి పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం ఆమె నల్గొండ జిల్లా గుండ్లపల్లి తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు తెలంగాణ భూ భారతి( భూమి హక్కుల చట్టం 2025)పై అవగాహన కల్పించారు. ధరణిలో భూములకు సంబంధించి సవరణలు చేసేందుకు అవకాశం లేదని, భూ భారతిలో రికార్డులను అప్‌డేట్ చేసే అవకాశం ఉందన్నారు. సక్సేషన్, మ్యుటేషన్‌కు దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో అవుతుందని 30 రోజులు కాకుంటే 31వ రోజు ఆటోమేటిక్‌గా అవుతుందన్నారు. భూ భారతిలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన మీదటే భూములు రిజిస్ట్రేషన్ చేసే అవకాశం ఉందని తెలిపారు. ధరణిలో అనుభవదారులకు ప్రాధాన్యత లేదని, భూ భారతిలో అనుభవదారులకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. భూ భారతిలో భూములకు సంబంధించిన వివరాలన్నిఆన్‌లైన్‌లో నమోదు చేయబడతాయని, ఈ వివరాలన్ని శాఖలకు పంపించడం జరుగుతుందని ఎవరైనా ఈ వివరాలను చూసుకోవచ్చని అన్నారు. ఆధార్‌కార్డు లాగే భూములకు భూదార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, రుణాలు కావాలంటే రైతు ఎలాంటి కాగితాలు సమర్పించాల్సిన అవసరం లేదని, ఆన్‌లైన్‌లో ఉన్న భూముల వివరాల ఆధారంగా రైతులకు రుణం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దేవరకొండ ఆర్డివో రమణారెడ్డి, తహశీల్దార్ ఆంజనేయులు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో రెహానా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, వివిధ పార్టీల నాయకులు, ఏఈవోలు తహశీల్దార్, వ్యవసాయ శాఖ కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**



**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా దేవరకొండ మండలం గొట్టిముక్కల గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఉపాధి హామీ కూలీలను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగూరి నర్సింహా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన విమర్శించారు. ఉపాధి హామీ పథకం పనులలో భాగంగా పనుల వద్ద కనీస అవసరాలు అయిన మంచి నీరు, మెడికల్ కిట్లు, పార గడ్డపార ఇవ్వాలని, ఉపాధి హామీ పనుల్లో కొత్త గా రేషన్ కార్డులు అప్లై చేసుకున్న వారికి ఇవ్వాలని జాబ్‌కార్డు నిమిత్తం లేకుండా ఆత్మీయ రైతు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కూలీలకు 200 రోజుల పనిదినాలు కల్పించి రోజువారి వేతనం 700ఇవ్వాలని, నిరుపేద వ్యవసాయ కూలీలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు ఇవ్వాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దేవరకొండ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బారిములు, అధ్యక్షులు పుల్ల య్య, జిల్లా నాయకులు జానిమియా, నర్సిరెడ్డి, పర్వతాలు, తిరుపతమ్మ, బాలమణి, లక్ష్మమ్మ, భారతమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డిలు అన్నారు. మండలంలోని గూడూరు గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గంగమ్మ జాతరకు ముఖ్య అతిధులుగా వారు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జొన్నలగడ్డ, రంగారెడ్డి, మట్టపల్లి సైదులుయాదవ్, మధుసూదన్, చిర్ర మల్లయ్యయాదవ్, రవి, గిరి, జానపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం

**ప్రజాపక్షం/చండూరు:** భారత కమ్యూనిస్టు పార్టీ చండూరు మండల కౌన్సిల్ సమావేశం నేడు ఉదయం 11గంటలకు చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాధగోని నర్సింహ్మా భవనంలో ఏర్పాటు చేయనైనదని సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎంఎల్‌సి , సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య హాజరు అవుతున్నందున మండల కౌన్సిల్ సభ్యులు అందరూ సకాలంలో సమావేశానికి హాజరు కావాలని సతీష్ కోరారు.

## ఘనంగా సామూహిక అనగాష్టమి వ్రతాలు

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** రైల్వేకాలనీలోగల శ్రీసాయి దత్త ఆశ్రమంలో సోమవారం సామూహిక అనగాష్టమి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున దత్తాత్రేయ అభిషేకం అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అనగాష్టమి వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకిరాముడు, విక్రమ్, వాసు, అంజిబాబు, పద్మ, సీత, శారద, కల్యాణి, భవాని, సుకన్య తదితరులు పాల్గొన్నారు.



## స్లాట్ బుకింగ్ విధానం రద్దు చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ప్రభుత్వం నూతనంగా తీసుకవచ్చిన స్లాట్ బుక్కింగ్ విధానాన్ని తొలగించి పాత పద్దతి ద్వారానే రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూర్యాపేట దస్తావేజు లేఖర్ల సంఘం అధ్యక్షులు తన్వీనర్ హుస్సేన్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలోనే స్లాట్ బుక్కింగ్ విధానాన్ని రద్దు చేసిందని మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ విధానాన్ని అమలు చేయడంతో వేల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. స్లాట్ బుక్కింగ్ విధానంతో డాక్యుమెంట్ రైటర్స్ జీవనోపాది కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైన సిఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు స్పందించి స్లాట్ బుక్కింగ్ విధానంను రద్దు చేయాలని కోరారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ గుడుగుంట్ల అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ఆకునూరి మురళి మనోహర్ రావు, కందిమళ్ళ మధుసూదన్, గౌరవ సలహాదారులు ఎండి గౌస్ ఖాన్, రవీందర్ రావు, గట్టు మహేందర్, వీర్లపాటి వెంకన్న, విక్రమ్ కుమార్, చెరుకు శ్రీనివాస్, సోమయ్య, వినయ్ కుమార్, నజీర్, సతీష్, రజినీకాంత్, సాయి, విక్రమ్, నజీర్ బాషా, ఉపేంద్రచారి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన ఆఫిస్ బేరర్ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. వేసవి సెలవులు ముగిసే వరకు బదిలీల, పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. పాఠశాలల్లో పని చేసే సర్వీస్ పర్సన్‌కు వేతన బకాయిలు చెల్లించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న టిఎ, డిఎ బకాయిలను వెంటనే ప్రకటించి నూతన పిఆర్‌సి రిపోర్టును విడుదల చేయాలన్నారు. మన ఊరుమన బడి పథకంలో పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి వెంకటయ్య, కార్యదర్శులు ఆర్ దామోదర్, నాగేశ్వర్ రావు, కె జ్యోతి, లాలు నాయక్, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

## సంస్థాగతంగా బిజెపిని బలోపేతం చేద్దాం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** సంస్థాగతంగా బిజెపిని బలోపేతం చేద్దామని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్ రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బిజెపి పాలనను కోరుకుంటున్నారని అన్నారు. ఒక సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. వక్ఫ్ బోర్డు చట్ట సవరణపై ప్రతిపక్షాలు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నాయని చెప్పారు. ప్రజలుల వాటిని నమ్మవద్దని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర పార్టీలు ఇచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచుకోని అత్యధిక స్థానాల్లో విజయం సాధించేలా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జీ రాజమౌళి, రాష్ట్ర నాయకులు బొబ్బ భాగ్యారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, నాయకులు చలిగంటి వీరేందర్, మల్లేపాక సాయిబాబా, రవి కుమార్, నారాయణ, వంగవీటి శ్రీనివాసరావు, బొలిశెట్టి కృష్ణయ్య పాల్గొన్నారు.

## కబ్జాకు గురవుతున్న ఈత వనం పరిరక్షించాలి



**ప్రజాపక్షం/ చండూరు:** కబ్జాకు గురవుతున్న ఈత వనమును పరిరక్షించాలని , ఈత వనం చుట్టూ ప్రహరి ని ఏర్పాటు చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జేరిపోతుల ధనంజయ్య గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని నెర్మట గ్రామంలోని ఈత వనం కబ్జాకు గురికాకుండా పరిరక్షించాలని కోరుతూ కల్లు గీత కార్మికులు ఈత వనం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండూరు మండలంలోని వివిధ గ్రామాలలో ఈత తాటి వనంను ఎలాంటి అనుమతులు లేకుండానే ఇష్టం వచ్చినట్లు నరికివేస్తున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నా ఎక్సైజ్ శాఖ వారి పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం నాయకులు బుర్కల అంజయ్య, బండమీది వెంకటయ్య, బోడిగె నగేష్ , యాదయ్య గౌడ్, శంకర్ , శేఖర్ , రాజ్ కుమార్ , సైదులు ,స్వామి ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పలువురికి జైలు శిక్ష, జరిమానా

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. వివిధ ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిని సోమవారం సూర్యాపేట ద్వీతీయ శ్రేణి న్యాయమూర్తి బివి రమణ ముందు హాజరు పరిచారు. ఇందులో నలుగురికి జైలు శిక్ష, 2వేల జరిమానా, 9మందికి 9వేల జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవిస్తూ వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. శిక్ష పడిన వారిని రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

## ఆర్థిక చేయూత



**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎస్):** మండలంలోని శెట్టిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు పల్లా సుదర్శన్ రెడ్డి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి ఆదుకునేందుకు తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిధులు సేకరించారు. రూ. 1లక్ష 37వేల 700ల మొత్తాన్ని మృతుడి కుమార్తె నిర్వణరెడ్డి పేరుపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సున్య సమృద్ధి యోజన ఖాతాలో డిపాజిట్ చేసి పాసు పుస్తకాన్ని సోమవారం సూర్యాపేట, ఆత్మకూర్(ఎస్) ఎంఈఓలు శేశగాని శ్రీనివాస్ గౌడ్, పి ధారాసింగ్ రాథోడ్, ప్రధానోపాధ్యాయులు గోపగాని సోమయ్యలు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మన్నూరు నాగన్న, జిల్లా అధ్యక్షులు నేరెళ్ళ దేవరాజు, నాయకులు అమరబోయిన రామకృష్ణ, రావులకోళ్ళ సుధాకర్, మెంతనబోయిన సైదులు, లింగారెడ్డి పాల్గొన్నారు.

## మానవాళికి సోషలిజమే ప్రత్యామ్నాయం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మానవాళికి సోషలిజమే ప్రత్యామ్నాయమని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలో ఎర్రజెండాకు రోజురోజుకు ఆదరణ పెరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎజెండా లేకుండా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. మోడి ప్రభుత్వం మత రాజకీయం చేస్తూ ప్రజలను రెచ్చగొడుతుందన్నారు. ముస్లింల ఆస్తులను కాజేసేందుకు వక్ఫ్‌బోర్డులో సవరణ చట్టం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఎర్రజెండా ఎక్కటే నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తుందన్నారు. మేడేను కార్మికులు, పేదలు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీశ్చంద్ర, గాదె పద్మ, రవినాయక్, గౌతంరెడ్డి, పాండు, శశిధర్‌రెడ్డి, వినోద్‌నాయక్, రొండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల పరిశీలన



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని కోటమర్తి, చిర్రగూడూరు, చౌల్లరామారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ శేషగిరిరావు సోమవారం పరిశీలించారు. సెంటర్లలో రైతులకు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తేమశాతంను పరిశీలించా రు. కొనుగోళ్లు వేగవంతం చేయాలని నిర్వహకులకు చూచించారు.



## శాంతినగర్ ఇన్వెస్టర్ గోదాం ఉపయోగంలోకి తీసుకరావాలి

**ప్రజాపక్షం/అనంతగిరి:** మండల పరిధిలోని ఇన్వెస్టర్ గోదాములను తిరిగి ఉపయోగంలోకి తీసుకరావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌కు హమాలీలు వినతిపత్రం అందజేశారు. సోమవారం గోదాములో గత తొమ్మిది నెలలుగా దిగుమతులు లేకపోవడంతో అందులో పనిచేస్తున్న సుమారు 150 మంది హమాలీలు రోడ్డున పడ్డారని కలెక్టర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు. గోదాములను నమ్ముకుని ఉన్న నిరుపేద కుటుంబ హమాలీల దినస్థితిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని గోదాములకు దిగుమతులు ప్రారంభించాలని కలెక్టర్‌కు విన్నవించారు.

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



**ప్రజాపక్షం/మునగాల:** శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణ సోమవారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు, పట్టణ మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకటరత్నంబాబు లు నివాసంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే స్వామి వారికి అభిషేకాలు రిపి తీరొక్క పూలతో విశేష అలంకరణ, సహస్రనామాలు అర్చనలు, కైంకర్యాలు, చక్రస్నానం, గోపూజ అధ్యాత్మిక కార్యక్రమాలు వేద పండితులు పెద్దింటి అరుణ్‌కుమార్ ఆచార్యులు శిష్య బృందం చే పెద్ద ఎత్తున తరలివచ్చినభక్తుల మధ్య కనుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్నేని వెంకటరత్నం బాబు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

**ప్రజాపక్షం/అనంతగిరి:** తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో ఆకాల మృతి చెందాడన్న విషయం తెలుసుకున్న మిత్రులు చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చైతనైనంతా సాయాన్ని చేయాలని నిర్ణయించుకున్నారు. సోమవారం ఈ మేరకు నగదు సేకరించిన 60వేల రూపాయలను మిత్రుడు భార్యకు అందజేశారు. మండలంలోని త్రిపురవరం గ్రామానికి చెందిన గరిడేపల్లి వీరబాబు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. 2001లో పదవతరగతి చదివిన బాల్యమిత్రులు కలిసి కుటుంబానికి 60వేల రూపాయలు ఆర్థికసాయం చేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి సైదులు, సురోజు బ్రహ్మచారి తదితరులున్నారు.



# జెఎస్‌డి టౌన్‌సిప్‌పై చర్యలు తీసుకోవాలి...

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణంలోని ఫణిగిరి సీతారామచంద్రస్వామి గుట్టకు వెళ్ళే దారిలో నూతనంగా నిర్మిస్తున్న జె.ఎస్.డి టౌన్‌షిప్ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని సోమవారం ఆర్‌డిఓ కార్యాలయంలో పిర్యాదు చేశారు. పిర్యాదిదారుడు ముండ్ల నగేష్ ఇచ్చిన పిర్యాదులోని వివరాల ప్రకారం జె.ఎస్.డి టౌన్‌షిప్ ఉన్న సర్వే నంబర్ భూములపై సీలింగ్ రివ్యూక్రింద తహశీల్దార్,ఆర్‌డిఓ కలెక్టర్ లోకాయుక్త నందు విచారణ కొనసాగుతుందని,దానిపై ఎటువంటి స్పష్టత,తుదితీర్పు రాకుండానే వెంచర్ నిర్మాణం చేయడం చట్టరిత్యా నేరమన్నారు. వెంచర్ నిర్వాహకుల ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు అనుమతులు ఇవ్వడం సరికాదని ఆరోపించారు. విషయం కోర్టు పరిధిలో ఉన్నందున సదరు వెంచర్ ప్రారంభోత్సవం జరిగి క్రయవిక్రయాలు జరిగితే భవిషత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వానికి చెందాల్సిన కోట్లాదిరూపాయల భూమిని కాపాడాలని కోరారు. సీలింగ్ డిక్లరేషన్ ఫైల్‌పై లోకాయుక్త తుదితీర్పు వెలువరించే వరకు జె.ఎస్.డి వెంచర్ టౌన్‌షిప్‌కు ఇచ్చిన అనుమతులను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని కోరారు.

## స్వయంభు బాల ఆంజనేయ స్వామి ఆలయ పునర్‌నిర్మాణం



**ప్రజాపక్షం/అనంతగిరి:** మండల పరిధిలోని పాలవరం గ్రామంలో వేయి సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీస్వయంభు బాల ఆంజనేయ స వామి పురాతన పునర్నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఎంతో మహిమ కలిగిన స్వయంభు ఆంజనేయ దేవాలయం పునర్మిర్మాణానికి సుమారు 15 లక్షల రూపాయల అంచనాతో ఆలయ నిర్మాణం జరుగుతుందని, స్వయంభు హనుమంతుడే ఎన్ఆర్ఐ బెల్లంకొండ రవి రూపంలో వచ్చి తన ఆలయ పునర్నిర్మాణం చేపడుతున్నట్లు తెలపడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఎన్ఆర్ఐ బెల్లంకొండ రవి పౌండేషన్ పేరుతో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించారని, అనేక దేవాలయాల నిర్మాణాలకు, విగ్రహా ప్రతిష్టలకు లక్షల రూపాయలు అందజేశారని గ్రామస్తులు కొనియాడారు. స్వయంభు బాల ఆంజనేయ స్వామి ఆశీస్సులతో బెల్లంకొండ రవి ఉన్నత స్థాయిలో ఎదిగి అనేక సేవా కార్యక్రమాలు చేయాలని పాలావరం గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు, ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు దూరం

**ప్రజాపక్షం/మునగాల:** యువత మాదకద్రవ్యాలు, ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐపిఎల్ బెట్టింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడిన, ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలుంటాయని, ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారిపైనైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువత బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని అన్నారు. బెట్టింగ్‌లకు బలి అవుతున్న వారిలో ఎక్కువ శాతం యువతే ఉంటున్నారని అన్నారు. సులభంగా అధిక నగదును అర్జించవచ్చునని యువతకు అశ చూపుతూ బెట్టింగ్ ఊబిలోకి దించుతున్నారని అన్నారు. ఒక్కసారి బెట్టింగ్‌లకు అలవాటు పడితే వాటి నుంచి బయటకు రావడం కష్టతరం అవుతుందన్నారు. బెట్టింగ్‌లో ఒకసారి ఆదాయం వచ్చినా పలుమార్లు నష్టపోవడం జరుగుతుందన్నారు. ఆ నష్టాలను భర్తీ చేసుకోవడానికి అప్పులను తీర్చడానికి యువత దొంగతనాలకు, ఇతర నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్ అంధకారం చేసుకుంటున్నారని అన్నారు.

# మండవ శాంతికుమార్ మృతి సిపిఎం(ఐ)కి తీరనిలోటు



**ప్రజాపక్షం/మునగాల:** సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి మండవ శాంతికుమార్ మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జురెడ్డి అన్నారు. మండల పరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి మండవ శాంతికుమార్ (35) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఖమ్మం హాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య, ఆరు నెలల క్రితం అనారోగ్యంతో సమస్యలతో మృతి చెందాడు. తల్లిదండ్రులు మృతి చెందడంతో కుమార్తె ఒంటరికావడంతో నాయకులు, గ్రామస్తులు కన్నీంటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతికుమార్ కుమార్తెకు అండగా పార్టీ ఉంటుందన్నారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జూలకంటి విజయలక్ష్మి , బుర్రి శ్రీరాములు, సైదా, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, మండవ వెంకటాద్రి, సురభి వెంకటనారాయణ, అనంతు గురవయ్య, అనంతు కోటిలింగం తదితరులు పాల్గొన్నారు.



## సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : ఎమ్మెల్యే మందుల సామేలు ఆధ్వర్యంలో తుంగతూర్తి నియోజకవర్గ పరిధిలోని తాటిపాముల గ్రామంలో మంగళవారం జరిగే కాంగ్రెస్ పార్టీ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలపార్టి అధ్యక్షులు నిమ్మనగోటి జోజి పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం అడ్డగూడూరు మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో మంగళవారం మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుంగతూర్తి శాసనసభ్యులు మందుల సామేలు బిక్కేరువాగుపై తాటిపాముల వస్తకొండూర్ గ్రామాల మధ్యలో చెక్‌డాం తోపాటు బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమానికి హజరై సాయంత్రం నాలుగు గంటలకు బహిరంగసభలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, కన్నెబోయిన గంగరాజు, మేకల పవన్, బాలెంల సురేష్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ జోక్యం తగదు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వల్లంపట్ల వెంకన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందచేసి ఆయన మాట్లాడారు. ఎస్సీ ఇండస్ట్రీస్ 20182022 వరకు ఉన్న సబ్సిడీలను తక్ష ణమే విడుదల చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తక్ష ణమే చర్యలు చేపట్టాలన్నారు. దళితులపై దాడులు చేసిన వారిపై కఠిన శిక్షలు అమలు చేయాలన్నారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు కబ్జాలకు గురి అవుతున్నాయని వాటిని కాపాడాలన్నారు. అర్హులైన పేదలందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు మం జూరు చేయాలని సూచించారు. ఆయన వెంట దామరచర్ల, వేములపల్లి మండలాల సీపీఐ కార్యదర్శులు జిల్లా యాదగిరి, సుధాకర్‌లు ఉన్నారు.

## నేడు మంత్రి ఉత్తమ్ చేతుల మీదుగా పూలే విగ్రహావిష్కరణ

**ప్రజాపక్షం/కోదాడ:** సమాజంలో అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా మహిళ విద్యకై పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణకు అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని డిసిసి ఉపాధ్యక్షులు, కోదాడ మాజీ సర్పంచ్ పార సీతయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో విగ్రహావిష్కరణ ఏర్పాట్లను విగ్రహ నిర్వహణ కమిటి సభ్యులు, పట్టణ ప్రముఖులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అనేక మంది అతిథుల చేతుల మీదుగా విగ్రహావిష్కరణ జరుగుతుందని ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలూరి సత్యనారాయణ, బాల్‌రెడ్డి, సైదానాయక్, గార్లపాటి వీరారెడ్డి, పంది తిరపయ్య, దండా వీరభద్రం, చలిగంటి లక్ష్మ ణ్, గంధం యాదగిరి, యాకుబ్, మురళి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





## చలో వరంగల్ సభ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ఈనెల 27న జరిగే భారత్ రాష్ట్ర సమితి రాజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిల్పుపునిస్తూ సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో చలో వరంగల్ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ బీకు, పిఏసీఎస్ ఛైర్మెన్ నరసింహారెడ్డి, నాయకులు నాంసాని సత్యనారాయణ, శాగర్ల పరమేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, నల్ల శ్రీకాంత్, గుంటి శ్రీశైలం, మేకల బాలక్రిష్ణ, భాస్కర్ నాయక్, దాసరి నరసింహులు, కనకరాజు, రాజు, రమేష్, జాలిగం కృష్ణ, శ్రీనాధ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 27న చలో వరంగల్ సభ



**ప్రజా పక్షం/మర్రిగూడ:** ఈనెల 27న జరగబోయే బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా వరంగల్ లో జరిగే బహిరంగ సభ వాల్ పోస్టర్లను ఆపార్టీ మర్రిగూడ మాజీ సర్పంచ్ యాదయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోల్కులపల్లి యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు రాపోలు యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఒట్టి కోటి శేఖర్, నాయకులు చెరుకు శ్రీరాములు గౌడ్, ఆధ్వర్యంలో సోమవారం విడుదల చేశారు, ఈ కార్యక్రమంలో వెంకటట్, నాగరాజు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని భువనగిరి మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సన్నాహాక సమావేశం ఏర్పాటు చేశారు. భువనగిరి మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సాగునీటి ప్రాజెక్టులు, నూతన జిల్లాల ఏర్పాటు, నూతన కలెక్టరేట్ భవనాల నిర్మాణం చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకాన్ని మూటకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేశం, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్లు ఎన్నబోయిన ఆంజనేయులు, పెంట నరసింహ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.




## వృత్తి విద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ మేదరి షీబా



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ మేదరి షీబా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేసిన తాడిశెట్టి నరసింహ గత నెల మార్చి 31 న రిటైర్డ్ కావడంతో అదే కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకురాలిగా పనిచేస్తున్న డాక్టర్ మేదరి షీబా ని ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా నియమిస్తూ ఇంటర్మీడియట్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మేదరి షీబాను ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల , వృత్తి విద్య కళాశాల అధ్యాపకులు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. .ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రు నాయక్, కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సీఈవో గోనారెడ్డి , ప్రిన్సిపాల్ రాకేండ్ కుమార్, ప్రిన్సిపాల్ సుధారాణి అధ్యాపకులు ధనమ్మ ,జిల్లా నరసింహ, శివకోటి , మల్లెపాక వెంకన్న, శిల్ప, మేరీ ,లక్ష్మి ,కోటేశ్వర రాజు రామకృష్ణ , వెంకటేశ్వరరావు, సునీల్ రెడ్డి, విజయ్ కుమార్, రామస్వామి, యాదగిరి ,నరసయ్య నాగేందర్ ఖలీమ్, శ్యామ్ ,దశరథ ,శాంత కుమార్, ప్రీతి ,కార్తీక్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## నగల బ్యాగును వెతికిచ్చిన పోలీసులు




**ప్రజాపక్షం/నిడమనూరు:** ఓ వ్యక్తి సోమవారం ఉదయం 14వమైల్ చెక్ పోస్ట్ వద్ద ఆటోలో పోగొట్టుకున్న నగల బ్యాగును గంటల వ్యవధిలోనే నిడమనూర్ పోలీసులు వెతికి తెచ్చి బాధితునికి అందించిన ఘటన సోమవారం చోటుచేసుకుంది, నిడమనూర్ ఎస్ఐ యు సురేష్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదులో మెడికల్ రిప్రజెంటేటివ్ గా పని చేస్తున్న నిడమనూరుకు చెందిన అన్నెబోయిన శివకుమార్ సోమవారం ఉదయం తాను ప్రయాణం చేస్తున్న ఆటోలో 25 తులాల వెండి ఇతర ఆభరణాలు కలిగిన బ్యాగును 14 వమైల్ చెక్ పోస్ట్ ప్రాంతంలో ఆటోలో పోగొట్టు కోవడం జరిగింది, నగల బ్యాగును ఆటోలో పోగొట్టుకున్న శివకుమార్ నిడమనూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో నిడమనూరు ఎస్ఐ సురేష్ ఆదేశాల మేరకు పోలీస్ కానిస్టేబుల్ కిరణ్ సీసీ కెమెరాల ద్వారా ఆటోను ట్రేస్ చేసి ఆభరణల బ్యాగ్ ను ఫిర్యాదుదారు శివకు గంటల వ్యవధిలోనే తిరిగి అప్పగించినట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక హైమావతి ఫంక్షన్ హాల్‌లో సోమవారం బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు ఎండి. ఖలీల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆలేరు మాజీ ఎంఎల్ఏ గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్‌లు హాజరై మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు వారు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలు పాలనలో రాష్ట్రం ఆదోగతిపాలైందని వారు అన్నారు. నెరవేర్చ లేని హామీలను ప్రజలకు ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, రాష్ట్రంలో పాలన ఎక్కడవేసిన గొంగడి అక్కడ అన్న చందంగా మారిందని, నేటికి పంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తూ గ్రామాలలో పాలను కుంటుపడేవిధంగా తయారు చేశారని వారు విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేలుకొని ఆరు గ్యారంటీలను అమలు చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామకృష్ణరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శ్రీనివాస్, రాములు, బాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సుధాకర్, నాగరాజు, అనిల్, దయాకర్ పాల్గొన్నారు.

## ఘనంగా' గ్రాడ్యుయేషన్ డే'

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండల కేంద్రంలో గల కేకేజీఎస్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన గ్రాడియేషన్ డే సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె.వి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ యూకేజీ విద్యార్థినీ విద్యార్థులను మొదటి తరగతిలో చేరుస్తూ ప్రాచాత్య ఆహారాలవాట్లకు మానుకొని అనారోగ్యాల గురవుతున్నామని గతంలో అమ్మమ్మలు, తాతమ్మలు, నాయనమ్మల అలవాట్లను మానుకొని ప్రస్తుత అలవాట్లను అలవర్చుకొని అనారోగ్యాల గురి అవుతున్నామని అన్నారు. రాబోవు రోజుల్లో ఎంతో ఇబ్బందులకు గురవుతామని గతంలో మన తల్లిదండ్రులు అమ్మవారి ఇంటిదగ్గర పురుడు పోసుకొని చిన్నపిల్లలను మరదలు చేసి ఆరోగ్యవంతులను చేసినారన్నారు. ప్రస్తుతం అలవాట్లను మానుకొని కేవలం ఆసుపత్రులకు పరిమితం అవుతున్నామని పూర్వపు అలవాట్లు అలవర్చుకొని ఆసుపత్రులను మానుకునే విధంగా చైతన్య పరచాలని కోరారు. ఈ సందర్భంగా యూకేజీ విద్యార్థులు ఫస్ట్ క్లాస్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక విన్యాసాలు ఎంతో ఆకట్టుకున్నాయి అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ బిఎస్‌కే.రాజు, వైస్ ప్రిన్సిపల్ బి.భవాని, ఉపాధ్యాయులు మోహన్, విద్యార్థుల తల్లిదండ్రులు అమ్మమ్మ తాతలు పాల్గొన్నారు.





## జీవన నైపుణ్యాలను నేర్పించాలి

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** ప్రకృతితో అనుసంధానాన్ని కల్గించే ఈ కోర్సు మానసిక ఆనందానికి తోడ్పడుతూ జీవననైపుణ్యాలను నేర్పించి, విద్యార్థులలో పర్యావరణాన్ని ప్రేమించే ధోరణిని పెంపొందిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫసర్ కె. శ్రీనివాస రాజు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త విభాగం ఆధ్వర్యంలో టెర్రస్ గార్డెనింగ్ మిద్దె తోట పై 30 రోజుల వ్యవధి గల సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సోమవారం సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస రాజు మాట్లాడుతూ ప్రకృతితో అనుసంధానాన్ని కల్గించే ఈ కోర్సు మానసిక ఆనందానికి తోడ్పడుతూ జీవన నైపుణ్యాలను నేర్పించి, విద్యార్థులలో పర్యావరణాన్ని ప్రేమించే ధోరణిని పెంపొంస్తుందని,ఇటువంటి ముఖ్యమైన సర్టిఫికెట్ కోర్సు వృక్ష శాస్త విభాగం ఆధ్వర్యంలో నిర్వహించటం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త అధ్యాపకులు ఎ. సంధ్య, డా. జి. సరిత, డా. పి. సునీత, అతుఫా పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి మున్సిపల్ స్థానిక ఫంక్షన్ హాలులో సోమవారం బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు డబ్బీకర్ సాహేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నిక సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు కిషన్ నాయక్ పాల్గొన్నారు. కమిటీలో ఉపాధ్యక్షుడిగా ఇట్టమోని అంజయ్య యాదవ్, చేరాల లింగయ్య, చీటుకుల అంబదాసు, ఒంటెద్దు సత్యం, ప్రధాన కార్యదర్శులుగా ఏలే శ్రీనివాస్, గోళనుకొండ ప్రభాకర్, కోశాధికారిగా సీత లక్ష్మ ణ్, భారత్ బాలరాజు, ముఠపురం రవి కార్యదర్శులుగా సభ్యులుగా వనం దశరథ, నక్క సత్యనారాయణ, వీడెం సాయికుమార్, కటకం జ్ఞానేశ్వర్, సీత మణికంఠ, చిట్టిమల్ల పాండు, తండ సతీష్, చౌదరిమెట్టు బిక్షపతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి గారు, చెరుకు వెంకటేష్ తండ రమేష్ గౌడ్, వంగూరి రాజు, రచ్చ సత్యనారాయణ, బండిరాల సుశీల గారు, బడుగు శ్రీకాంత్ బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన పోషన పక్షం అవగాహన కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సిడిపివో జ్యోత్స్న పాల్గొని మాట్లాడుతూ గర్భిణిలు, బాలింతలు పౌష్టికాహారం, ఆకుకూరలు తీసుకున్నప్పుడే పుట్టే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు. బిడ్డ పుట్టిన నాటి నుండి 1000 రోజులు అత్యంత ప్రాధాన్యత కలిగిన రోజులుగా బావించాలని, గర్భిణిలు, బాలింతలు పిల్లల ఆహార విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని వారికి సంబంధించిన తల్లి పాలతో పాటు అనుబంధ ఆహారాన్ని అందించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించాలని తెలిపారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, గుడ్లు, పాలు, ప్రోటీన్లు, పండ్లు ఎక్కువ గా తీసుకోవాలి తెలిపారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ యాక్‌పాషాబేగం, పోషన్ అభియాన్ కో ఆర్డినేటర్ ఆశము, అంగన్‌వాడీ టీచర్లు ఉపలమ్మ, రేణుక, స్వప్న, ఎఎన్ఎం రజియా, ఆశా కార్యకర్తలు నజ్మా, సరిత, పద్మ, నాంచారమ్మ, గర్భిణిలు, బాలింతలు, కిషోర బాలికలు చిన్నారు పాల్గొన్నారు.



# ప్రతి రైతుకూ అండగా ఉంటాం

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తెలంగాణ రాష్ట్రంలో ఏ రైతు కూడా దిగులు చెందాల్సిన అవసరం లేదని, రైతు శ్రేయస్సు కోసం పాటు ప్రభుత్వంలో ప్రతి రైతుకు అండగా ఉంటాం రైతు రాజ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే, విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం యాదాద్రి జిల్లా తుర్క పల్లి మండలంలోని పల్లెపహాడ్, పెద్దతండా, గంధమల్ల గ్రామాల్లో పిఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యంలో నాణ్యతలు పాటించి రైతులు లబ్ధిపొందాలని సూచించారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులను నమ్మి మోసపోవొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, పల్లెప



హాడ్ మాజీ సర్పంచ్ సొక్కుల మోహన్ రెడ్డి, సంజీవరెడ్డి, శంకర్ నాయక్, భాస్కర్ రెడ్డి, పట్టు నాయక్, దేశ్య, ఎంపీడీఓ జాన్సీ లక్ష్మి భాయ్, మోహన్ బాబు నాయక్, భాస్కర్ నాయక్, జాగిల్లపురం సతీష్, పొంగల బాలక్రిష్ణ, గడ్డమీడి నిఖిల్ గౌడ్, గురు శ్రీశైలం, బలరాం, సుగ్రీవచారి, సోన్నాయిల రఘు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రగాఢ సానుభూతి

**ప్రజాపక్షం/ ఎర్రవల్లి** : అలంపూర్ నియోజక వర్గలోని ఇటిక్యాల మండల పరిధిలోని ఉదండాపురం గ్రామానికి చెందిన గొల్ల వీరేష్ మరణించారు. విషయం తెలిసిన వెంటనే అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు వెళ్లడం జరిగినది. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ర్యాలీలో పాల్గొన్న పల్లయ్య

ప్రజాపక్షం/ఎర్రవల్లి: వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ముస్లింలు చేస్తున్న ర్యాలీ కి సంఘీభావం ప్రకటించి ర్యాలీ లో పాల్గొన్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు ప్రజాసంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు ముస్లిం మత పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శివాలయంలోకి వెళ్లిన దళితులు

**ప్రజాపక్షం /నిడమనూరు:** స్వతంత్ర భారతంలో నేటికీ దళితులకు ఆలయ ప్రవేశం లేని గ్రామాలు ఎన్నో,,, ఎన్నెన్నో,, అటువంటి గ్రామాలలో నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిడమనూరు మండల కేంద్రాన్ని కూడా ఒకటిగా చెప్పుకోవచ్చు, ఇన్నాళ్లు గ్రామ శివాలయంలోకి ప్రవేశం లేని దళితులు సోమవారం కెవిపిఎస్ నాయకుల ఆధ్వర్యంలో శివాలయంలోకి అడుగుపెట్టడంతో మండల కేంద్రానికి చెందిన దళితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున, జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి సుమారు 8 దశాబ్దాలు కావస్తున్న కుల వివక్ష నిర్మూలన, సమ సమాజ స్థాపన కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ కన్న కలలు ఇంకా సహకారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు, నిడమనూరు మండల కేందంలోని దళితుల పట్ల ఆలయ పూజారి వివక్షత చూపుతూ దళితులకు అర్చనలు చేయకుండా, ఆలయంలోకి రాకుండా నిరాకరిస్తున్నాడని తెలిసి సోమవారం



దళితులను ఆలయ ప్రవేశం చేయించి ఆలయ పూజారిచే అర్చనలు చేయించినట్లు వారు తెలిపారు, ఇకనుండి ఆలయ పూజారి దళితుల అన్ని కార్యక్రమాలకు హాజరుకానున్నట్లు తెలపడంతో ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు పరశురాములు, కోడి రెక్క మల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు బొజ్జ చిన్న, ఇంజమూరు ప్రభాకర్, ఆదిమూల ఎల్లయ్య, బొజ్జ పుల్లయ్య, బొజ్జ రవి, నాగయ్య, ఏసులు ఉన్నారు.

# ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**ప్రజాపక్షం/మునుగోడు:** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణ కోరారు.సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నఉద్యమకారులను పట్టించుకోలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 250 గజాల ఇంటి స్థలం ఇస్తానని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదని వెంటనే ఉద్యమకారులకు ప్రభుత్వం చెప్పిన విధంగా అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అర్ధాంతరంగా కేసులు పెట్టి జైలు జీవితం గడిపామని ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# చలో వరంగల్ జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/మోటకొండూర్** : బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మోటకొండూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొట్ల యాదయ్య తెలిపారు. ఆయన బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోటకొండూరు మండల కేంద్రంలో 19న మహాలక్ష్మి గార్డెన్ లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ ముఖ్య కార్యకర్తలు సకాలంలో హజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పన్నాల అంజి రెడ్డి, మోటకొండూర్ టౌన్ యూత్ అధ్యక్షులు బొట్ల మహేష్, ఆలేరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి జీవలికపల్లి వెంకటేష్, నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు నల్ల జాంగిర్, టిఆర్ఎస్ మండల నాయకులు బోలగాని లక్ష్మీనారాయణ, పోతుకంటి బిక్షపతి, రేగు చంద్రం, బొట్ల ప్రశాంత్, వంగపల్లి నరేష్, కొల్లూరి రాజు, రేగు అయిలయ్య, నాంపల్లి భాను, కొల్లూరు రాజు పాల్గొన్నారు.

# ఘనంగా 'గ్రాడ్యుయేషన్ డే '

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** పోషణ్ పక్వాడ కార్యక్రమము దిగ్విజయంగా మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం పట్టణంలోని ఒకటవ అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్షం కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు , ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులకు సమతుల ఆహారం యెక్క ప్రాముఖ్యత , ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ప్రీస్కూల్ విద్య పూర్తి అయిన పిల్లలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో గ్రాడ్యుయేషన్ డే ని సెలబ్రేట్ చేశారు. ఈ కార్యక్రమంలో సూపరైజర్ కె సరిత, ప్రదం ఎన్జీవో అరుణశ్రీ, అంగన్వాడి టీచర్లు భాగ్యలక్ష్మి , ఉమా , గర్భిణీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

**అక్కెనపల్లిలో.....** పోషన పక్షం కార్యక్రమంలో భాగంగా మండలంలోని అక్కెనపల్లి గ్రామ అంగన్వాడి సెంటర్‌లో గర్భిణీలు, బాలింతలు, కిశోరబాలికలు, పిల్లలు పాల్గోనగా వారి బరువులను తీయడం, పోషణ స్థితి పై తల్లులకు వివరించారు. తృణ ధాన్యాల గురించి , ఆకు కూరల ప్రాముఖ్యత , మునగాకు, కరివేపాకు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అంజలి, హెల్త్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# దేవాదాయ భూముల వేలంపాట ద్వారా ఆదాయం

**ప్రజాపక్షం/ ఉండవెల్లి** : శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయం నందు అల్లంపూర్ ఆలయ భూముల మొత్త 34 సర్వే నంబర్లు 25.27 సంవత్సరము కాలపరిమితి కి సోమవారం బహిరంగ వేలం పాట ద్వారా భూములకు . 39 లక్షల 59,000 ఆదాయం వచ్చినట్లు దేవాలయం కార్యనిర్వాహణాధికారి సురేందర్ కుమారు ఒక ప్రకటనలో తెలిపారు. 28 సర్వే నంబర్లకు మాత్రమే వేలపాట పూర్తి అయినట్టు మిగితా ఆరు సర్వే నంబర్లకు రెండో మే నిర్వహించడం జరగుతుందని తెలిపారు. ఈవేలం పాటలో చైర్మన్ బి. నాగేశ్వర్‌రెడ్డి, ధర్మకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట చుట్టూ అలుముకున్న అవినీతి

చర్యలు చేపట్టాలని
బిజెపి బైఠాయింపు...
ఇఒకు వినతి



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : యాదగిరిగుట్ట కొండ చుట్టూ అవినీతి అలుముకుందని, తోడుగా రాజకీయాల అండదండలతో ఇక్కడి ఆలయ అధికారుల ఆగడాలు శృతిమించిపోయాయని బిజెపి పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆరోపించారు. యాదగిరి కొండపై సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఈవో కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలిపిన అనంతరం ఈవో ఏ భాస్కర్ రావుకు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ఆలయ ప్రధాన పూజారి కొడుకు ఇష్టారాజ్యంగా స్ట్రీట్ లైట్లకు వ్యాపార ప్రకటన నిమిత్తం లైటింగ్ బోర్డులను ఏర్పాటు చేసి దేవస్థాన ఆస్తులకు నష్టం కలిగించారని మండిపడ్డారు. దీనిపై ఇప్పటి వరకు కూడా ఎలాంటి చర్యలు లేకపోగా అధికారులు నిమ్మకు నీరు తున్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు అండదండలతో వారం రోజుల లైటింగ్ బోర్డు ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా కొండ పైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలనే స్థానిక ఎమ్మెల్యే సిఫారసుతో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా నియమిస్తున్నారన్నారు. డీఈఓ కుటుంబం (అన్న ,తమ్ముడు) పర్మినెంట్ జాబు రావడంలో కీలకపాత్ర పోషించినాడని ఆరోపించారు. ఇటీవల ఔట్సోర్సింగ్ పద్ధతిన అన్న కొడుకును శివాలయంలో పూజారిగా నియమించుకున్నాడని తెలిపారు. ఈ అధికారి అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. వేములవాడ నుంచి బదిలీపై వచ్చిన ఏఈఓకు డీఈఓగా ప్రమోషన్ వచ్చిందని, స్థానం కేటాయించకపోగా ఇప్పుడు ఉన్న భాస్కర్ శర్మను ఇక్కడనే కొనసాగిస్తున్నారన్నారు. కొండపైన నిత్యం జరుగుతున్న అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి చేయవల చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మాజీ మండల అధ్యక్షుడు గుంటుపల్లి సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, జల్ల భానుచందర్, పట్టణ కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బోడ బుచ్చిబాబు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజి నరేష్, సీనియర్ నాయకులు అశోక్, చిత్తర్ల కృష్ణ, కర్రే లక్ష్మయ్య, లంకలపల్లి శ్రీను, శివరాత్రి వంశీ, వాల్మీకి అజయ్, ఆకుల దేవేందర్, బొమ్మ నరేష్, రుద్రాక్ష నవీన్, కర్రే శ్యామ్, సుంద ప్రవీణ్, వంగ శ్రీకాంత్, వంగ శ్రీకాంత్, సుదగాని శివ, మధు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/ మానవపాడు** : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం ఈ మండల కేంద్రమునకు చెందిన మిర్చి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మిరప పంటను రైతులు కల్లాలలో ఆరబెట్టారు. ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి కల్లాలలో ఆరబెట్టిన మిరప పంట తడిసి ముద్దయిపోయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయుడు మానవపాడు గ్రామానికి చేరుకుని రైతులను పరామర్శించి మిర్చి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ అలంపూర్ నియోజక వర్గం లోని మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకుని వారికి నష్టపరిహారంతో పాటుగా మిర్చి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలంపూర్ నియోజకవర్గం రైతుల సమస్యలను వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తానని ఎమ్మెల్యే రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# భూభారతి చట్టంతో ప్రజల భూములకు భరోసా

## నాగర్ కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లు రవి



**ప్రజాపక్షం/గద్వాలః** భూ భారతి చట్టం రైతులకు చుట్టంలా సకల సమస్యలకు పరిష్కార వేదికగా ఉంటుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్॥ మల్లు రవి అన్నారు. సోమవారం అలంపూర్ లోని బి.ఆర్.ఎస్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంలో అలంపూర్ శాసన సభ్యులు విజయుడు, జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తో కలిసి పాల్గొని, భూభారతి చట్టం పై, అందులోని అంశాల పై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పలుపురి అనుమానాలు, సందేహాలు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లిమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన నూతన ఆర్.ఓ. ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. రైతుల పక్షపాతిగా, వారి సమస్యలు పరిష్కరించేంపకు ముఖ్యమంత్రి భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా చాలా ఇబ్బందులు అనుభవించారని, కార్యాలయాలచుట్టు కాళ్లు అరిగేలా తిరిగారని, అధికారులు కూడా నిస్సహాలుగా ఉండి పోయారని అన్నారు. ఈ దుస్థితిని మారుస్తూ, పేద రైతుల కన్నీళ్లను తుడిచే ఉద్దేశంతో డాక్టర్॥ బి.ఆర్. అంబబేద్కర్ జంతి నాడు భూభారతి చట్టాన్ని ప్రారంభించామన్నారు. అంతకుముందు నాగర్‌కర్పూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అంలపూర్ లో జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలంపూర్ శాసనసభ్యులు విజయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు భూ భారతి చట్టంపై అవగాహన పెంపొందించుకొని దీర్ఘకాలింగా ఉన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ ఆర్డిఓ శ్రీనివాస రావు, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడ్డప్ప అలంపూర్ తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

**భూ సమస్యలు పరిష్కరించేందుకే భూభారతి చట్టం వచ్చింది**

**నాగర్ కర్నూలు పార్లమెంటు సభ్యులు మల్లు రవి**

**ప్రజాపక్షం/ ఉండవెల్లి :** భూ సమస్యలను పరిష్కరించేందుకే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి స్థానంలోఎ భూభారతి చట్టం తీసుకొచ్చిందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అన్నారు. సోమవారం ఉదయము 11:30 కు అలంపురం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ ఫంక్షన్ హాల్ లో ఉండవెల్లి లోను భూభారతి చట్టం పై అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎంపీ మల్లురవి ఎమ్మెల్యే విజయుడు జిల్లా కలెక్టర్ సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భూముల హక్కు పొందేందుకు ఒక కాగితం చట్టం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీని ధరిని తొలగించి భూభారతి కొత్త చట్టాన్ని తీసుకొచ్చారని ఈ చట్టం వల్ల రైతులకు ఇబ్బందులు ఉండవిని అధికారులకే అన్ని అవకాశాలు కల్పించినట్టు వారి పపేర్కొన్నారు. ఈ చట్టాన్ని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్॥ బాబాసా హెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అమల్లోకి తీసుకొచ్చినట్లు వారు తెలిపారు. ధరణిలోని లోటుపాట్లను సని చేసేందుకు ఉన్నతాధికారులకు అవకాశం లేకుండా ఉండేదని కోట్ల చుట్టు తిరగలేక రైతులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నట్లు ప్రభుత్వ అదిగమనించి రాష్ట్ర ముఖ్యమంత్రి భూభారతి చట్టాన్ని రైతుల కోసం తెచ్చారని వారు తెలిపారు. సమస్య ఉన్న ప్రతి రైతు తాసిల్దార్ నుంచి ఉన్నత స్థాయి అధికారి వరకు సమస్యల పరిష్కారం దిశగా ముందుకు సాగు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం పేద వర్గాల కోసం పాటుపడుతుందని ప్రతి ఒక్కరూ సామాజిక ఆర్థిక సమానత్వం కోసం పొందాలని తపనతో ప్రభుత్వం అన్ని రంగాల్లోని వర్గాలకు అభివృద్ధి తీసుకొస్తుందని అన్నారు. ప్రభుత్వనికి ఆదాయము పన్నుల ఇతర రూపంలో నెలకు 18 వేల కోట్లు అధికారుల జీతభత్యాలు కోసం 6500 కోట్లు అని తెలిపారు.

# వైభవంగా ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ



**ప్రజాపక్షం/ఖమ్మం :** సుజాతనగర్ మండలంలోని సీతంపేట బంజర గ్రామం వద్ద నూతనంగా నిర్మించిన దేవాలయంలో వసంతాల ముత్యాలమ్మ అమ్మవారు విగ్రహ ప్రతిష్ఠకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా సోమవారం హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ దయతో గ్రామ ప్రజలను చల్లగా చూడాలని, పాడి పంటలతో కళకళ లాడుతుండాలని ఆకాంక్షించారు. ఎంతో భక్తిశ్రద్ధలతో, మేళ తాళాలతో, మంగళ వాయిద్యాలతో ముత్యాలమ్మ తల్లి కి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు, జక్కుల రాములు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి పాపారావు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్, సిపిఐ నాయకులు మదన్ సింగ్, బొడ్డు కేశవరావు, వీర్ల దుర్గాప్రసాద్, లావుడియా గోపి, మూడు గణేష్, శ్రీను, కుమారి, కృష్ణ, ముక్కెర మురళి, మేకల వెంకటేష్, గడ్డం రాజేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిసిహెచ్ఎస్ రవిబాబును అభినందించిన కూనంనేని



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిహెచ్ఎస్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రవిబాబును కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు అభినందించారు. జిల్లా నుండి రోగులు ఖమ్మం, వరంగల్ , హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని వైద్యవిధాన పరిషత్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యాన్ని అందుబాటులోనికి తేవడంతో ఆయనకు అంబేద్కర్ ఎక్స్‌లెన్సీ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా సోమవారం ఎంఎల్‌ఏ కూనంనేని స్థానిక ప్రభుత్వాస్పత్రిని సందర్శించిన సందర్భంగా రవిబాబును షాలువాతో సత్కరించారు. పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించి ఇంకా మంచి పేరు తెచ్చుకోవాలని సూచించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహశిల్దార్ వివేక్, మున్సిపల్ కమీషనర్ సుజాత, పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. రాంప్రసాద్, డా. సోమరాజు దొర, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, రాంగారావు, రాహుల్, నాగరాజు, సుధాకర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు,వెంకన్న, వనిజయ్, రాజశేఖర్, రాజు, నాగేశ్వరరావుపాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగల అరెస్ట్



**ప్రజాపక్షం/పెనుబల్లిః** ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న ఇద్దరు నిందితులను పెనుబల్లి మండలం విఎం. బంజర్ పోలీస్‌లు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనపరుచుకున్నారు. విఎం. బంజర్ ఎస్ఐ వెంకటేష్ స్టేషన్ ముందు తన సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితులు పట్టు పడ్డారని కల్లూరు ఏసీపి రఘు సోమవారం వి ఎం. బంజర్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఎస్ఐ వెంకటేష్ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటకు చెందిన మక్కెళ్ళ నాగరాజు, ఖమ్మం జిల్లా సత్తుపల్లి కు చెందిన చల్లా శివ ప్రసాద్ లు వీరి ఇరువురు పట్టు పడ్డారని అన్నారు. వీరిపై అనుమానంతో విచారించగా వీరు దొంగలించిన 18 ద్విచక్ర వాహనాలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. వీరి వద్ద నుండి వాహనాలను స్వాధీనపరచుకొని వీరిపై కేసు నమోదు చేసినట్లు ఏసీపి తెలిపారు. నిందితుల దగ్గర నుండి దొంగిలించిన వాహనాలను కొనుగోలు చేసిన మరో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఏసిపి రఘు తెలిపారు. సమావేశంలో సీఐ మత్తు లింగయ్య, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# సాహిత్యాన్ని ప్రజల మధ్యకు చేర్చిన కవిత యాత్ర

**-పలు పుస్తకాల ఆవిష్కరణ**



**ప్రజాపక్షం/ఖమ్మం :** సాహిత్యాన్ని ప్రజల మధ్యకు కవిత యాత్ర చేర్చిందని విభిన్న రీతిలో కవిత యత్రా నిర్వహించడం అభినందనీయమని ప్రముఖ కవి డా॥ గిరిసింహారావు తెలిపారు. వికాస వేదిక సాహిత్య సంస్థ మై స్కూల్ సంయుక్తంగా నిర్వహించిన కవిత యాత్ర ను గిరిసింహారావు జెండా ఊపి ప్రారంభించారు. మండుటెండలో కవుల సంకల్పం అభినందనీయమని కవిత యాత్ర ఈ సమాజానికి శాంతి, ప్రేమ, జ్ఞానాన్ని అందించాలని ఆయన కోరారు. కవిత యాత్ర జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు కారం శంకర్, వెంకట్ లు మాట్లాడుతూ సుదూర ప్రాంతాలతో స్నేహపూర్వక నడవడిక కలిగించి చైతన్యానికి, ప్రజాహితానికి ఈ యాత్ర ఉపయోగపడుతుందన్నారు. ఖమ్మం మయూరిసెంటర్‌లో ప్రారంభమైన యాత్ర నయాబజార్, వరంగల్ క్రాస్, ముదిగొండ మీదుగా నేలకొండపల్లిలోని బౌద్ధస్తూపం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో పలు పుస్తకాలను ఆవిష్కరించారు. పలు చోట్ల కవి సమ్మేళనాలను నిర్వహించారు. సాహిత్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్ష,కార్యదర్శులు సాధనాల వెంకటస్వామి, లెనిన్ శ్రీనివాస్, వివిధ సాహిత్య సంస్థల బాధ్యులు ప్రసాద్, సుభాని, వీరభద్రం, జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు రాజకీయాల్లో రాణించాలి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లిః** ఆర్యవైశ్యులు ఆధ్యాత్మిక కార్యక్రమాలు దాన, ధర్మలకే పరిమతం కాకుండ రాజకీయాల్లో చేరి ప్రజాసేవ కూడ చేయాలని తెలంగాణ ఆర్యవైశ్య నాయకురాలు కల్వసుజాత గుప్త పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని వాసవి భవన్ నందు ఎర్పాటు చేసిన నూతన కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిధిగా విచ్చేశారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీల అధ్యక్షులతో ప్రమాణ స్వీకార ం చేయించారు. ఆర్యవైశ్య కార్పోరేషన్ మహిళ విభాగ్ ప్రదాన కార్యదర్శి కాచం సుష్మ, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, లెగిశెట్టి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి రాములు పాల్గొన్నారు.

## టిబిజికెఎస్ నాయకత్వ పనితీరుపై కవిత ప్రశంసలు



**ప్రజాపక్షం/మణుగూరుః** సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం కష్టించి పనిచేసే మణుగూరు ఏరియా కార్మిక వర్గానికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అండగా నిలబడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తు కష్ట జీవులకు సేవలు అందించడం అభినందనీయమైన అంశం అని టిబిజికెయస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కొత్తగా ఏర్పాటైన మణుగూరు టిబిజికెయస్ నాయకత్వం పై ప్రశంసల జల్లు కురిపించారు. సోమవారం మణుగూరు ఏరియా పర్యటనకు వచ్చిన ఆమె ను ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలసి శాలువా అందించి శిరస్సుకు హెల్మెట్ పెట్టి శుభాకాంక్షలు అందించారు. సంస్థ ప్రగతి కోసం కష్టించి పని చేస్తున్న కార్మికులు వారి కుటుంబ సభ్యుల శ్రేయస్సు కోసం ఏరియాలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పని చేస్తున్న తీరు స్ఫూర్తి దాయకమైన అంశమని నాగెల్లి వేంకటేశ్వర్లు నాయకత్వం ను ఆమె అభినందించి ప్రశంసల జల్లు కురిపించారు. పార్టీ, యూనియన్ బలోపేతం కోసం కష్టించి పని చేయడం సంతోషకరమైన అంశం అని కష్టించి పనిచేసే వారికి యూనియన్ లో పార్టీ నందు తగిన గుర్తింపు లభిస్తుందని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో నల్ల నేల పై గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని తెలిపారు. టిబిజికెయస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ నేతృత్వంలో కొత్తగా ఏర్పాటైన మణుగూరు టి బి జి కె యస్ నాయకత్వం కు ఆమె ఈ సందర్భంగా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# అకాల వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యం

**-వరదకు కొట్టుకుపోయిన ధాన్యం**

**-ఆందోళన చెందుతున్న అన్నదాతలు**



**ప్రజాపక్షం/వైరాః** వైరాలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. వర్షం వరదకి ఆరబోసిన ధాన్యం కొట్టుకుపోయింది. దీంతో అన్నదాతలు కన్నీరుపర్యంతమవుతున్నారు. వైరా మార్కెట్‌యార్డ్ నందు ఆరబోసిన ధాన్యం కురిసిన వర్షానికి పూర్తిగా తడిసి పోయి ముద్ద కావడంతో రైతులు చేతులతో తడిచిన ధాన్యాన్ని చూపిస్తున్న సందర్భంలో కంటి వెంబడి నీరు పెట్టుకున్న తీరు పలువురు కన్నీరు పెట్టించింఇ. వైరా మార్కెట్‌కి ధాన్యం ఆరబోసుకునేందుకు తీసుకొచ్చిన రైతుకు కన్నీరే మిగిలింది తప్ప కష్టం నేలపాలయింది. దీంతో ఇటీవల కాలంలో కురుస్తున్న వర్షాలకు ధధాన్యం తడిసి అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.